


**మాట్లాడుతున్న కళాశాల డైరెక్టరు విజయకుమార్‌రెడ్డి**

# వినూత్న రీతిలో బోధన మేలు

**విద్యానగర్‌(కోట),న్యూస్‌టుడే :** అధ్యాపకులు ఆధునా తన పద్ధతిలో వినూత్న రీతిలో విద్యా బోధన చేయాలని, అప్పుడే విద్యార్థులు అవగాహన చేసుకుంటారని చెన్నైలోని ఐసీటీ డిప్యూటీ డైరెక్టర్‌ జీనోజోన్‌ పేర్కొన్నారు. కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్‌ ఇంజినీరింగ్‌ కళాశాలలో బుధవారం అధ్యాపకులకు రెండు రోజుల శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా గురువులు అవగాహనతో బోధన చేయాలన్నారు. తద్వారా విద్యార్థులు గుణాత్మక విద్యను అందుకుంటారని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం పొంది విద్యార్థులను పరిశోధకులుగా తయారు చేస్తారన్నారు. కళాశాల డైరెక్టర్‌ విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ అధ్యాపకులకు ఇలాంటి శిక్షణ తరగతులు నిర్వహించడం వలన బోధన పద్ధతులను మరింతగా మెరుగుపరుచుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్‌ సైన్సు విభాగాధిపతి మారుదుపెరుమాళ్‌, అకాడమీ కోఆర్డినేటర్‌ మాధవరెడ్డి, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.